


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి


బుధవారం 11 ఫిబ్రవరి 2026 5 పేజీలు



# ఓటర్లకు తాయిలాల ఎర






- విచ్చలవిడిగా డబ్బు, మద్యం, చీరలు, చికెన్ల పంపిణీ
- ఓటర్ల ప్రసన్నం కొరకు అభ్యర్థుల నానా తంటాలు

సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులు గెలిచేందుకు చివరి అవకాశాన్ని కూడా వదులుకోవడం లేదు. ప్రచారం ముగియడంతో అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు విందులు ఏర్పాటు చేశారు. కామారెడ్డి మున్సిపాలిటీలో అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీలైన బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన కొందరు అభ్యర్థులు ఓటర్లకు ఎర వేశారు. అభ్యర్థులు తమ అనుచరుల ద్వారా గల్లి గల్లి లో ఓటర్లను కలిసి మద్యం, బిరియాని, ఒక్క ఓటుకు రూ 500 నుంచి రూ. 5 వేల వరకు ఓటర్లకు అభ్యర్థులు వారి అనుచరుల ద్వారా పంచిపెట్టారు. కొన్ని వార్డులలో మహిళలకు వెండి కుంకుమ భరణిలు, పట్టుచీరలను పంపిణీ చేశారు. ఎలాగైనా ఓటును రాబట్టేందుకు చివరి వరకు ప్రయత్నాలు చేశారు. 2లో

## డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పోలింగ్ కేంద్రాలకు తరలుతున్న

# ఎన్నికల సిబ్బంది

- సామగ్రిని పరిశీలించిన జిల్లా కలెక్టర్
- పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి
- పోలింగ్ శాతం నివేదికలను సమయానుసారంగా అందించాలి
- రేపటి పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి
- వంద శాతం పోలింగ్ జరగాలి
- జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్

2లో

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి





## పోలింగ్ ఏర్పాట్లలో అధికారులు

# బిజీ..బిజీ..!

- మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసిన అధికారులు.
- డిగ్రీ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పర్యవేక్షించిన ఆర్డిఓ పార్ధసింహారెడ్డి, తహసిల్దార్ ప్రేమ్ కుమార్ .

సూర్య ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో జరిగే 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలకు ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేసినట్లు ఆర్డిఓ పార్థసింహారెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.సిబ్బందికి దిశానిర్దేశం..ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందికి అధికారులు దిశానిర్దేశం చేశారు. సామగ్రి డిస్ట్రిబ్యూషన్ (మిగతా 2లో)





# ఓటర్లకు తాయిలాల ఎర



**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

కామారెడ్డి మున్సిపాలిటీ లోని 12వ వార్డులో ప్రధాన పార్టీల అభ్యర్థులైన కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి అభ్యర్థులు ఒకరికి మించి ఒకరు తాయిలాలను ఓటర్లకు పంచిపెట్టారు. ఎస్సి, ఎస్టి వార్డులలో కేవలం మద్యం బాటిల్లతోనే సరిపెట్టారు. బీసీ, జనరల్ స్థానాల్లో అభ్యర్థులు ఒకరి కంటే ఒకరు పోటీపడి ఓటర్లకు అభ్యర్థులు తమ అనుచరుల ద్వారా పంపకాలు చేపట్టారు. కొన్ని వార్డులలో ఇంటి కి కిలో చికెన్ అందజేశారు. మరికొన్ని వార్డులలో నిత్యవసర వస్తువులకు పంపిణీ చేశారు. ఎల్లారెడ్డిలో చీరలు పంపిణీ చేశారు. మద్యంతోపాటు చికెన్ ఓటర్లకు అందజేశారు. ఓటుకు 500 నుంచి 2000 వరకు పంపిణీ చేశారు. బాన్సువాడలో ఓటర్లకు మద్యంతో పాటు డబ్బులను పంపిణీ చేసి తమకు ఓటు వేసేలా ఓట్లు పెట్టుకొని డబ్బులు ఓటర్లకు పంచిపెట్టారు. బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డులే ఉన్న మద్యం, చికెన్, డబ్బులను పంపిణీ చేశారు. పర్యవేక్షించాల్సిన అధికారులు పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారు. అభ్యర్థులు వారి అనుచరులు మంగళవారం మధ్యాహ్నం నుంచి ఓటర్లకు తాయిలాలను పంచి పెట్టారు. కామారెడ్డి జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీ లలో అభ్యర్థులు ఓటర్ల అనుగ్రహం కోసం డబ్బుతో పాటు మద్యం, చికెన్, చీరలు, నిత్యాసరవస్తులను పంపిణీ చేశారు. ఏది ఏమైనా సరే గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు తమ వ్యూహాత్మక ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పదవులు ఆశించిన వారు మాత్రం అంచనాలకు మించి డబ్బులు మద్యం రకరకాల బహుమతులతో పాటు తాయిలాలను ఓటర్లకు అందిస్తున్నారు. రాజకీయ మేధావులు అంచనాల అంచనాల కందకుండా ఒక పార్టీని మించి మరొక పార్టీ అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేశారు. ఏది ఏమైనా ఈనెల 13న అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

# డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పోలింగ్ కేంద్రాలకు తరలుతున్న ఎన్నికల సిబ్బంది

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో జిల్లాలో రేపు బుధవారం (11వ తేదీ) న జరగనున్న పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యా యని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రం లోని ౹ౘ కార్యాలయం లోని ౼ౕవీజ గోడౌన్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను దగ్గరుండి పరిశీలించారు. కామారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద, ఎల్లారెడ్డి మున్సిపాలిటీలలో నిర్వహిస్తున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాట్లు సజావుగా సాగుతున్నాయని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ నిరంతరాయంగా, ప్రశాంత వాతావర ణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల అధికారులు ఎన్నికల సామగ్రిని సకాలంలో, సురక్షితంగా సంబంధిత పోలింగ్ కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతం చేయాలని సూచించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన మౌలిక వసతులు అన్ని పోలింగ్ కేంద్రాల్లో కల్పించినట్లు తెలిపారు. జిల్లాలో స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలు నిర్వహించేందుకు యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. పోలింగ్‌కు సంబంధించి సిబ్బందితో పాటు ఎన్నికల సామగ్రిని బస్సుల ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. విధులు నిర్వహించే అధికారులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహిం చాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే తక్షణమే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ సామగ్రిని చెక్‌లిస్ట్ ఆధారంగా పరిశీలించు కోవాలని, పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న అనంతరం అవసరమైన అన్ని వస్తువులు తమ వద్ద ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని ఆదేశించారు. రిజర్వ్ కౌంటర్, స్పెషల్ కౌంటర్లలో పోలింగ్‌కు సంబంధించిన బ్యాలెట్ పేపర్లు, ఫారాలు, కవర్లు తదితర సామగ్రిని సరిచూసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిపోర్టింగ్ అనంతరం జోనల్ అధికారులు రూట్ వారీగా పోలింగ్



సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు పంపించడంలో సహకరిస్తారని తెలిపారు. పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని బుధవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, పోలింగ్ ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఉంటుందని, పోలింగ్‌కు ముందు మాక్ పోలింగ్ నిర్వహించాలని సూచించారు. పోలింగ్ విధులు నిర్వహించే అధికారులు తమ కేంద్రాలకు తరలి వెళ్లే సమయం నుంచి కౌంటింగ్ పూర్తి చేసి రిసెప్షన్ కేంద్రానికి చేరుకునే వరకు అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా తగిన చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పోలింగ్ సిబ్బందికి అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజన వసతులు, బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధు మోహన్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# పోలింగ్ ఏర్పాట్లలో అధికారులు బిజీ..బిజి..!

**(మొదటి పేజి తరువాయి)**

సెంటర్‌కు మంగళవారం ఉదయం 10 గంటలకు హాజరైన పోలింగ్ సిబ్బందికి అధికారులు పలు సూచనలందించారు అధికారులకు సంబంధిత ఎన్నికల అధికారులు దిశా నిర్దేశం చేశారు. అనంతరం పోలింగ్ కేంద్రానికి సంబంధించిన ఆర్వోలకు పోలింగ్ కేంద్రానికి అవసరమైన సిబ్బందిని అందజేశారు. మొత్తం మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డుల్లోని పోలింగ్ స్టేషన్లలో బుధవారం పోలింగ్ జరగనుంది. ఓటర్ల సంఖ్యను ఆధారంగా 8 ప్రాంతాల్లోని పాఠశాలల్లో 24 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకుగాను రెండు రూట్లు చేశారు. రూట్ ఆఫీసర్లతో పాటు ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఒక ఆర్?వో, ఏఆర్?వో కలిపి ఏడుగురు అధికారులు పోలింగ్ బాధ్యత నిర్వహించనున్నారుమంగళవారం భోజన విరామం తర్వాత రెండు జోన్లకు సంబంధించిన బస్సుల్లో పోలింగ్ సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పార్థసింహారెడ్డి, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అధికారి రాజ్ నాథ్ రాథోడ్, రిటర్నింగ్ అధికారి లింగపురం రాజులు, తహశీల్దార్? ప్రేమ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహేష్ పాల్గొన్నారు.

**- ఎన్నికల నిర్వహణలో24 పోలింగ్ కేంద్రాలు**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్నికల నిర్వహణ కోసం 24 పోలింగ్ కేంద్రాల్లో 29మంది పోలింగ్ అధికారులు, 29 మంది అసిస్టెంట్ పోలింగ్ అధికారులు, 84 మంది ఇతర అధికారులు, ఆరుగురు మైక్రో అబ్జర్వర్?తో ఎన్నికలను నిర్వహించనున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. నిఘానీడలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్నిరకాల చర్యలను ఎన్నికల అధికారులు తీసుకున్నారు.

**- 80మందితో గట్టి పోలీసు బందోబస్తు**

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో 80మంది అదనపు పోలీస్ బలగాలతో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఇద్దరు చొప్పున పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నారు. డీఎస్పీ, సీఐ, ఎస్సైలు మొబైల్ టీమ్లతో అనుసంధానిస్తూ ఎలాంటి అల్లర్లు జరగకుండా బందోబస్తు నిర్వహించనున్నారు. స్థానిక పోలీసులతో పాటు సీఆర్పీఎఫ్? జవాన్లను సైతం ప్రత్యేక బందోబస్తుకు తరలివచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద 200 మీటర్ల లోపు 144 సెక్షన్ అమలులో ఉంటుందని పోలీసులు పేర్కొంటున్నారు.

## ఎన్నికల పహారా

**- 111 కేంద్రాలు.. 10 మంది జోనల్ ఆఫీసర్లు**

**సూర్య బోధన్**

పురపాలక ఎన్నికల నేపథ్యంలో అధికారులు పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం చేశారు. మొత్తం 111 పోలింగ్ స్టేషన్లలో ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు 8 మంది జోనల్ ఆఫీసర్లు (మరో ఇద్దరు రిజర్వ్), 13 మంది రిటర్నింగ్ అధికారులు (ముగ్గురు రిజర్వ్), 13 మంది సహాయ రిటర్నింగ్ అధికారులను (ముగ్గురు రిజర్వ్) నియమించారు. క్షేత్రస్థాయిలో విధులను నిర్వహించేందుకు 155 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు (ప్రి.ూ), 155 మంది సహాయ ప్రిసైడింగ్ ఆఫీసర్లు (ూ్ర.ూ) అందుబాటులో ఉండగా, వీరిలో ప్రతి విభాగం నుండి 44 మందిని రిజర్వ్‌లో ఉంచారు. అలాగే రిజర్వ్ సిబ్బందితో కలిపి మొత్తం 310 మంది ఇతర పోలింగ్ ఆఫీసర్లు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు. ఎటువంటి ఆటంకాలు కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు.

## లెండి అంతరాష్ట్ర ప్రాజెక్టు కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



లెండి అంతర్రాష్ట్ర ప్రాజెక్టుకు సంబంధించి 12వ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంను మంగళవారం ఇంజనీర్–ఇన్–చీఫ్ (జనరల్) చాంబర్, జలసౌధ భవనం, ఎర్రమంజిల్, హైదరాబాద్లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం వర్చువల్ విధానంలో పాల్గొని, ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై చర్చల్లో పాల్గొన్నారు.

## కౌంటింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజీషన్ పూర్తి

**- జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి 26**

కౌంటింగ్ సిబ్బంది యొక్క రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సమక్షంలో పూర్తి మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా కౌంటింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సమక్షంలో మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ సమావేశ మందిరంలో ఎన్నికల సంఘం నిబంధనలననుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఎన్నికలు నిర్వహించవలసి ఉన్న నాలుగు మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వర్తించే కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లను రెండవ ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. కౌంటింగ్ సిబ్బంది మొత్తం సూపర్వైజర్లు 89అసిస్టెంట్లు 178 మంది సిబ్బందిని కేటాయించడం జరిగిందని ఆయా మున్సిపాలిటీల్లో కేటాయించిన వారికి వారి వారి మున్సిపాలిటీల్లో 12వ తేదీన మధ్యాహ్నం 2.00 గంటలక శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు విక్టర్ , మదిమోహన్, ఎజూశీ రఘునందన్ ూూ శివకుమార్, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.....

**- జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ఌ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రేపు బుధవారం (11వ తేదీ) జరగనున్న పోలింగ్ రోజున అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఎన్నికల కోసం నోటిఫై చేయబడిన ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, దుకాణాలు, కర్మాగారాలలో పనిచేసే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు , స్థానిక సంస్థలకు స్థానిక సెలవు ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగస్వాములుగా ప్రతి ఓటరు బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట భద్రత ఏర్పాట్లు పూర్తి

**- 722 మంది పోలీసులతో ఐదు అంచెల భద్రత ఏర్పాటు - సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా......**

**- మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీ బందోబస్తు... - నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**- ప్రతి ఓటరు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి - జిల్లా ఎస్పీరాజేష్ చంద్ర,**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ మరియు బిచ్కుంద మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. నేడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన అధికారుల బ్రీఫింగ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మొత్తం 92 వార్డుల పరిధిలోని 239 పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత కోసం 722 మంది పోలీసులతో ఐదు అంచెల బందోబస్తును ఏర్పాటు చేసినట్లు వివరించారు. భద్రతా చర్యలలో భాగంగా 3 గురు డీఎస్పీల పర్యవేక్షణ లో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 10 మంది సీఐల




ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, మరియు 21 రూట్ మొబైల్ పార్టీలతో పాటు 05 ఎస్.హెచ్.ఓ పెట్రోలింగ్ బృందాలను నిరంతరం పర్యవేక్షణ కోసం రంగంలోకి దించినట్లు వెల్లడించారు. ముఖ్యంగా జిల్లాలో గుర్తించిన 17 క్రిటికల్, 08 సెన్సిటివ్, 08 హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశామని ఎస్పీ పేర్కొన్నారు. ఎన్నికలు ముగిసే వరకు పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 (144 సెక్షన్) అమలులో ఉంటుందని, నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, వాటర్ బాటిళ్లు, ఇతర నిషేధిత వస్తువులను తీసుకురాకూడదని, ముఖ్యంగా బూత్‌లో సెల్ఫీలు దిగడంపై నిషేధం ఉంటుందని స్పష్టం చేశారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా, భయపడకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలని, శాంతియుత ఎన్నికల నిర్వహణకు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర విజ్ఞప్తి చేశారు.

## రాబోయే వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

**సూర్య రెంజల్**



రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి లేకుం డా చర్యలు చేపట్టాలని సర్పంచ్ క్యాతం యోగేష్ సూచించారు. మంగళవారం రెంజల్ మండలం లోని నీలా గ్రామపంచాయతీ కార్యంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ, సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవికాలంని దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజలకు త్రాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రణాళిక లను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలోని అక్కడక్కడ డ్రైనేజీలలో ప్రజలు వెళ్లేందుకై సిమెంట్ పైపులు వేసి ప్రత్యన్నయ న్యాయం ఏర్పాటు చేయాల న్నారు. అనంతరం గ్రామ అభివృద్ధి కొరకు పాలకవర్గ సభ్యులు తీర్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుభద్ర, పంచాయతీ కార్యదర్శి సాయిలు, వార్డు సభ్యులు మదారి, గంగాధర్, షేక్ షాహిబాజ్, అహ్మద్ హుస్సేన్, నవీన్, భారతి, నేహా పర్వీన్, శివకళ, కారోబార్ రమేష్, సిబ్బంది అర్బాజ్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకె ప్రజా బాట

**సూర్య రెంజల్**




విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకై ప్రజా బాట కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని సర్పంచ్ క్యాతం యోగేష్ తెలిపారు. మంగళవారం రెంజల్ మండలంలోని నీలా గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో పలు వీధులలో పర్యటించి, కాలనీవాసులకు విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హనుమాన్ ఆలయం వద్ద ఉన్నటు వంటి ట్రాన్స్ఫార్మర్లను ప్రజలకు అందకుండా, గద్దె యొక్క ఎత్తును పెంచి పైకి ఏర్పాటు చేయాలన్నారు. గ్రామస్థాయిలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకై కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. విద్యుత్ వల్ల సమస్యలు ఉన్నవారు అధికారులకు తెలిపి వాటిని పరిష్కారం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుభద్ర, ట్రాన్స్కో ఏఈ కిషోర్ రెడ్డి,ఎస్ఎల్ఐ లింగం, లైన్ ఇన్స్పెక్టర్లు సాయిలు, లైన్మెన్లు విజయ్, శ్రీనివాస్, అశోక్, ఏఎల్ఎంలు మగ్దుం, ప్రవీణ్ గౌడ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## మురికి కాలువను శుభ్రం చేయించిన సర్పంచ్

**సూర్య రెంజల్**



గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రజల సమస్యను పరిష్కరిం చేందుకై పెద్ద మురికి కాల్వను శుభ్రం చేయించిన ట్లు సర్పంచ్ ధనూరి నరసవ్వ అబ్బయ్య తెలిపారు. రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామంలో వార్డుల్లో గల పెద్ద మురికి కాలువను జెసిపి సహాయంతో శుభ్రం చేయించినట్లు తెలిపారు. అలాగే గ్రామ ప్రధాన మురికి కాలువైనటువంటి దానిని ప్రత్యేక సిబ్బందితో శుభ్రం చేయించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ప్రత్యేక నిధుల నుండి అభి వృద్ధిని పనులను, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్రె రాణి, వార్డ్ సభ్యుడు అజయ్, పంచాయతీ కార్యదర్శి షేక్ సలాం, కరోబార్ కిరణ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఛాంపియన్ సినిమా చిత్రదర్శకుడి కి సన్మానం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం మోతే గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులను ఆత్మీయంగా కలవడానికి విచ్చేసిన ఛాంపియన్ సినీ దర్శకుడు ప్రదీప్ అద్వైత్ ను సర్పంచ్ డోల్ల రమేష్ రెడ్డి, ఉప సర్పంచ్ పరంజ్యోతి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గం ఘనంగా సన్మానించరూ. ఈ ఆత్మీయ కలయికకు మోతే గ్రామానికి చెందిన సినీ రంగ ప్రముఖులు మాయా జూమ్ అసోసియేషన్ అధ్యక్షులు పాలెపు గంగారెడ్డి గారి స్నేహి తులైన ఛాంపియన్ దర్శకులు ప్రదీప్ అద్వైత్ గారిని మోతే గ్రామానికి ఆహ్వానించి అక్కడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి కార్యక్ర మాన్ని నిర్వహించి ప్రదీప్ అద్వైత్, గంగారెడ్డి సినిమా రంగంలో గల వివిధ కోర్సులను గురించి విద్యార్థులకు వివరించారు. కళల పట్ల విద్యార్థు లకు గల అభిరుచిని తెలుసుకొని వారిని ఆయా రంగాలలో ప్రోత్సహించే విధంగా సినిమా రంగం గురించి అన్ని విశేషాలను వివరించారు. వీరు నూతనంగా ఏర్పడిన మోతే గ్రామ పాలకవర్గ సర్పంచ్ డొల్ల రమేష్ రెడ్డిని ,ఉప సర్పంచ్ పరంజ్యోతి ని సినీ రంగం తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోతే పాలకవర్గ సభ్యులందరూ, గ్రామ సెక్రెటరీ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


## ఎస్ఐకి ఫిర్యాదు చేసిన తాహసిల్దార్

**సూర్య రెంజల్**

రెంజల్ మండలంలోని ధూపల్లి శివారులో అక్రమంగా మొరం తవ్వకాలు చేపడుతున్నారని అక్రమ దారుణంపై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ శ్రవణ్ కుమార్ ఎస్సైకి ఫిర్యాదు చేశారు.దుపల్లి గ్రామానికి చెందిన జిన్నా సాయిలు, ప్రస్తుతం పారిశుధ్య కార్మికుడిగా బోధన్ పురపాలక సంఘం నందు విధులు నిర్వహిస్తున్న వ్యక్తి పై అక్రమ మోరం తవ్వకాలు మరియు గుట్ట నుండి ఎటువంటి అనుమతి లేకుండా సుమారు 250 ట్రాక్టర్ల మొరం తవ్వకాలు జరపడం వలన చట్ట పరమైన చర్యలు తీసుకువాలని పోలీస్ శాఖ ఫిర్యాదు చేసినట్టు తాహసిల్దార్ పేర్కొన్నారు.

## మహాశివరాత్రి మహోత్సవ ఆహ్వానం

**సూర్య వేల్పూర్**



ఈనెల 15వ తేదీన ఆదివారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా అంక్సాపూర్ లోని శ్రీ క్షేత్ర దత్తాశ్రమం పాదరసలింగ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుచున్నందున భక్తుల కు ఆహ్వానం పలుకుతున్నట్లు ఆశ్రమ నిర్వాహ కులు జగతి మహారాజ్ తెలిపారు. పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నుండి మహాన్యాస పూర్వక లగురుద్రాభిషేకాలు అష్టోత్తర శతగాటా భిషేకం మరియు లక్ష బిల్వార్చన అనంతరం నిశి పూజ ఉంటుందని తెలిపారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి భక్తులకు ఆహ్వానం పలుకుతున్నట్లు తెలిపారు.

## హెచ్ఐవి మరియు టిబి పై అవగాహన గోడ పత్రాల ఆవిష్కరణ

**సూర్య రెంజల్**

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు హెచ్ఐవి మరియు టీబీ పై అవగాహన కల్పించేందుకై గోడ పత్రాల ఆవిష్కరణ చేపట్టినట్లు వైద్య అధికారిని సహిస్తాపిర్దోస్ తెలిపారు. మంగళవారం రెంజల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో హెచ్ఐవి మరియు టీవీ పై అవగా హన గోడపత్రాల ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టారు.మొబైల్ ఐసిటిసి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గ్రామంలోనీ రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా హెచ్ఐవి, సిఫిలిస్ ,చక్కెర పరీక్షలు నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిలం మానస రాకేష్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ సుధాకర్, వైద్యాధికారిని ప్రమోదిత, ల్యాబ్ టటటక్నికల్ పవన్ కుమార్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.


## రెండు బైకులు ఢీ కొని...పలువురికి గాయాలు

**సూర్య రెంజల్**

రెండు బైకుల ఢీకొని పలువురికి గాయాలు అయినట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళితే మండలంలోని సాటాపూర్ శివారులో గల సామియా గార్డెన్ ఫంక్షన్ హాల్ ఎదురుగా నిన్న రాత్రి 9 గంటల ప్రాంతం సాటాపూర్ గ్రామానికి చెందిన ఆవుల సాయిలు మరియు లంబాడి బంతి ఇద్దరు కలిసి టీవీఎస్ ఎక్సెల్ పైన ఫంక్షన్ హాల్ ఎదురుగా రోడ్డు దాటుతుండగా, బోధన్ వైపు నుంచి వస్తున్న నక్కర్ దేవేందర్ అనే వ్యక్తి తన పల్సర్ బైక్ పై అజాగ్రత్తగా నడపడంతో టీవీఎస్ ను ఢీ కొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా, బైక్ వాహనదారుడికి కూడా గాయాలైనాయి. చికిత్స కొరకు నిజామాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించడం జరిగింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## మోతేకు అదనపు బస్సు ట్రిప్పు

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండలంలోని మోతే గ్రామానికి అదనపు బస్సు ట్రిప్పు వేయాలని మంగళవారం కామారెడ్డి డిపో మేనేజర్ ను కలవడం జరిగిందని గ్రామ సర్పంచ్ వజీర్ సుజాత భాయ్ అశోక్ రావు తెలిపారు. ప్రయాణికులకు ఇబ్బంది ఉన్న విషయాన్ని తెలుసుకొని మోతే,వంద్రికల్, గాందారి,గ్రామాల రూట్లో అదనపు బస్సు ట్రిప్ వేయమని తెలిపామన్నారు.కామారెడ్డి డీపో మేనేజర్ అందుబాటులో లేకపోవడంతో డిపో సీఐ లింగమూర్తికి వినతి పత్రం అందజేశామన్నారు.డిపో సీఐ లింగమూర్తి వేములవాడ వెళ్లే అడిషనల్ బస్సును రద్దు చేహించి మోతే రూట్లో రెగ్యులర్ బస్సును నడపడానికి స్పందించారని అన్నారు.డిపో సీఐని కలిసిన వారు వంద్రికల్ సర్పంచ్ చందన రాజిరెడ్డి,గుర్జల్ సర్పంచ్ గంగారాం ఇన్నారు.

# పగటి వేళ తాళం వేసిన ఇళ్లలో దొంగతనం కేసులో దంపతుల అరెస్ట్

**- సీసీటీవీ-టెక్నికల్ ఆధారాలతో సదాశివనగర్ పోలీసులు కేసు ఛేదన - ఆటో, మొబైల్ ఫోన్, వెండి వస్తువులు స్వాధీనం**

సూర్య కామారెడ్డి/ సదాశివ్ నగర్

ఈనెల 05 నాడు ఫిర్యాదుదారుడు యాళ్ల సురేష్ రెడ్డి, /కృష్ణారెడ్డి, పద్మాజీవాడి ఎక్స్ రోడ్ నివాసి. ఎప్పటిలాగే ఇంటికి తాళం వేసి, పొలం పనుల నిమిత్తం భార్యతో కలిసి పొలానికి వెళ్లగా, పిల్లలు స్కూలుకు వెళ్లారు. సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చేసరికి, గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి మూడు పట గొలుసుల జతలు, 15,000 నగదు మరియు రెండు గ్రాముల బంగారు దుద్దులు దొంగిలించినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న సదాశివనగర్ పోలీసులు బాధితుని వద్దకు వెళ్లి, సిటిజన్ సెంట్రింగ్ విధానం ద్వారా పిటిషన్ స్వీకరించి, అక్కడికక్కడే కేసు నమోదు చేసి, బాధితునికి కేసు కాగితాలు అందజేశారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు సదాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్



పర్యవేక్షణలో సదాశివనగర్ ఎస్‌హెచ్ఓ పుష్ప రాజు ఇతర సిబ్బంది ఘటన స్థలాన్ని పరిశీలించి, అక్కడ ఉన్న సీసీటీవీ కెమెరాల ఫుటేజ్ మరియు ఇతర సాంకేతిక ఆధారాలపై లోతుగా దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితులు బాలె నర్సింలు ఏ చింటూ ఏ చిన్న (25) మరియు బొల్లిపల్లి రేణుక ఏ మైలారం రేణుక (21) కలిసి ఆటోను నేర సాధనంగా ఉపయోగించి, పద్మజీవాడి ఎక్స్ రోడ్ ప్రాంతంలో హౌస్ బ్రేకింగ్ చేసి బంగారు, వెండి ఆభరణాలు మరియు నగదును దోచుకున్నట్లు తేలింది. విశ్వసనీయ సమాచారం మేరకు నిందితులను చీం-44 మల్లన్నగుట్ట వద్ద పట్టుకొని, వారి వద్ద నుంచి ఆటో, మొబైల్ ఫోన్ మరియు వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు ఛేదనలో సదాశివ నగర్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ ను సదాశివనగర్ ఎస్హెచ్ఓ పుష్పరాజును కానిస్టేబుల్ కె. రవి, అజర్ ఫారూక్, అబ్దుల్ హమీద్, స్వర్ణలత, శశికాంత్, నరేష్, శ్రీకాంత్ రెడ్డి లను జిల్లా ఎస్పీ అభినందించారు. గ్రామా లలో తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని నేరాలు జరుగుతున్నందున ప్రతి ఇంటిలో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 కు లేదా సదాశివ నగర్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని సదాశివనగర్ పోలీసులు ప్రజలను కోరుతున్నారు.

## బాధిత కుటుంబానికి పేట్ సంగెం వెల్ఫేర్ ట్రస్టు ఆద్వర్యంలో ఆర్థిక సాయం

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పూర్వ విజద్యార్థి కుటుంబానికి పేట్ సంగెం వెల్ఫేర్ ట్రస్టు ఆద్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. గతంలో ఇక్కడ ఉపాధ్యాయులుగా పని చేసిన సమయంలో ట్రస్టును ఏర్పాటు చేశారు పలువరు ఉపాధ్యాయులు. దీంతో ఆ ట్రస్టు లో పూర్వ ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థుల బృంద సభ్యులు అండగా నిలబడ్డారు. లింగంపేట్ మండలం బాణాపూరత శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో పూర్వ విద్యార్థి బాదావత్ లాల్ సింగ్ మృతి చెందాడు. గాందారి మండలం మర్లకుంట తండాకు చెందిన లాల్ సింగ్ కూరగాయలు విక్రయించి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా విషయం తెలుసుకొని పేట్ సంగెం వెల్ఫేర్ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయాన్ని అందజేసి అండగా నిలబడ్డారు. వారి కుటుంబ సభ్యులకు 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. లాల్ సింగ్ అకాల మృతి పట్ల దిగ్భ్రాంతికి గురయ్యామని తెలిపారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వపు ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు శంకర్, భూమేశ్వర్, బాలరాజు, బాల అర్జున్ గౌడ్, పూర్వ విద్యార్థులు విఠల్, రామాగౌడ్, గణేష్, ప్రవీణ్, దశరథ్, సుభాష్, సంజీవ్, నవీన్ తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన

సూర్య,లింగంపేట్




లింగంపేట్ మండలంలోని కన్నపూర్ గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పనులను ఎంపీడీవో నరేష్ పరిశీలించారు. ఉపాధి హామీ పనుల మస్టర్లు,పరిశీలించి కూలీలతో మాట్లాడారు. గ్రామంలోని పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఇందిరమ్మ ఇండ్లను త్వరతిగతిన నిర్మాణాలు చేపట్టే విధ్దంగా చూడాలని కార్యదర్శికి సూచించారు. వీరి వెంట గ్రామ సర్పంచ్ సంజీవ్,పంచాయతీ కార్యదర్శి ఉపాది హామీ క్షేత్ర సహాయకుడు,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## 20 ఏళ్ళ ముదిరాజుల నిరీక్షణకు తెర

**-హైకోర్టు స్టే తో రెండు చెరువులు ముదిరాజుల సొంతం**

సూర్య,లింగంపేట్



లింగంపేట్ మండలంలోని సూరా యిపల్లి ముదిరాజుల కల 20 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. మండలం లోని సూరాయిపల్లి బోలోసుకుంట చెరువు,సూరాయి పల్లి చెరువులో కొన్ని సంవత్సరాల నుండి ఐలాపూర్ గ్రామానికి చెందిన బేస్తవారు రెండు చెరువులలో చేపలు పట్టుకుంటు ఉంటు మమ్మల్ని రానిచ్చేవారు కాదని కోర్టు తీర్పుతో రెండు చేర్వులు మా స్వంతమైనాయని సూరాయిపల్లి నూతన సొసైటీ మత్స్య శాఖ అధ్యక్షుడు గోపాల చంద్రశేఖర్ తెలిపారు.మా చెరువులపై మాకు హక్కు వుండాలని ముదిరాజులమైన మేము 2018 సంవత్సరంలో కలెక్టర్ కార్యాలయం చుట్టు తిరిగిన స్పందన లేకపోవడంతో 2025 లో కోర్టును ఆశ్రయించమన్నారు.కోర్టును నుండి గత రెండు నెలల క్రితం తీర్పు మా ఫెవర్లో రావడం జరిగిందన్నారు.దాంతో గత నెల రోజుల క్రితం నూతన మత్స్య సహకార సంఘం ఏర్పడిందన్నారు.మంగళవారం మత్స్య పారిశ్రామి క శాఖ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్, అత్తర్, జయరాం,గ్రామ సర్పంచ్ రామావత్ స్వరూప,ఉప సర్పంచ్ పాకాల అనిల్ కుమార్ చేతుల మీదుగా 29 మంది మత్స్యకారులకు సభ్యత్వం కార్డులను తీసుకోవడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ముదిరాజ్ మత్స్యకారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులు బస్టాండ్ లో ఆపాలని వినతి

సూర్య బాల్కొండ / ముప్కాల్



ముప్కాల్ బస్టాండులో ఆర్టీసీ బస్సులు గతంలో మాదిరి యధావిధిగా ఆపాలని మంగళవారం రోజు ఆర్మూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ కు ముప్కాల్ గ్రామాభివృద్ధి కమిటీ పెద్దలు వినతి పత్రం సమర్పించారు. అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ ముప్కాల్ మండల కేంద్రంలో గత కొంతకాలంగా బైపాస్ వద్ద బిడ్జి పనులు కొనసాగుతుండగా ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర వాహనాలను సైతం గాంధీ నుండి ప్రయాణ మళ్లింపులు చేపట్టడం జరిగింది. ఈ మధ్య కొన్ని రోజులుగా బిడ్జి వద్ద ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు వీలుగా ఒకవైపు రవాణాను పునరుద్ధరణ చేశారు. కానీ ఈ క్రమంలో ఆర్టీసీ బస్సులు గాంధీ వద్ద అలవాటై గతంలో ఉన్న మాదిరిగా బస్టాండులో బస్సులు ఆపకుండా వెళ్తుండడంతో ఇట్టి విషయాన్ని ఆర్టీసీ డిపో మేనేజర్ కు తెలిసేలా విన్నవించడం జరిగిందని అన్నారు. అందుకు డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం సంతోష్, ముస్కు నర్సయ్య, చిన్న బాల్ రాజ్, కుమ్మరి భూమన్న, కమ్మరి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్షలు నిర్వహణ

సూర్య,బీర్కూర్



బీర్కూర్ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలను నిర్వహించారు. ప్రతి మంగళవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సీతాలే రమేష్ తెలిపారు. 25 మంది రోగులకు పరీక్షలు చేయగా ముగ్గురిని బోధన్ లయన్ హాస్పిటల్ కు రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు. కంటి వైద్య సహాయకులు సతీష్, జోన్ చైర్మన్ సంతోష్ తదితరులు ఉన్నారు.

## కారు ఢీకొని వృద్ధుడి తీవ్ర గాయాలు

సూర్య, నాగిరెడ్డిపేట్



కారు ఢీకొని వృద్ధుడికి తీవ్ర గాయాలైన ఘటన మంగళవారం మధ్యాహ్నం నాగిరెడ్డిపేట్ మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై భార్గవ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మాల్ తుమ్మెద గ్రామానికి చెందిన సిద్ధిగారి భూమయ్య (70) అనే వృద్ధుడు తన టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై మండల కేంద్రం గోపాల్ పేట్ కు వచ్చి, తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో మాల్ తుమ్మెద గేటు వద్ద బోధన్ - హైదరాబాద్ ప్రధాన రహదారిపై టయోటా ఇన్నోవా కారు అతివేగంగా వచ్చి భూమయ్య వెళ్తున్న టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో సిద్దిగారి భూమయ్య తలకు గాయాలై తీవ్ర రక్తస్రావమైంది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని ప్రమాదానికి కారణమైన కారు తో పాటు, కారు డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. క్షతగాత్రుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## పాలకవర్గానికి సన్మానం

సూర్య వేల్పూర్



రామన్నపేట గ్రామంలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పడిన పంచాయతీ పాలకవర్గాన్ని మహిళలు సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచ్ బేల్దారి నవీన్ అలాగే ఉప సర్పంచ్ ను శాలువలతో సన్మానించి గ్రామ అభివృద్ధి కీ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివో లు సిసి రాధ మహిళా సంఘాల నాయకులు తదితరు పాల్గొన్నారు

## జైనుల తీర్థ స్థలం పాలితాన రిషబ్ దేవ్ కు ఘనంగా బావ్వ యాత్ర

**-కామారెడ్డిలో మొదటిసారిగా బావ్వ యాత్ర**

సూర్య కామారెడ్డి జిల్లాప్రతినిధి



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మార్వాడి ధర్మశాల లో గుజరాత్ లో ఉన్న పాలితన రిషబ్ దేవ్ తీర్థ స్థలం అయినా దేవునికి బావయాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా జైన్ భక్తులు మాట్లాడుతూ చాలా దూరంలో గుజరాత్ ఉన్న పాలిస్తాన రిషబ్ దేవ్ దర్శనానికి అందరికీ వీలుపడదు కాబట్టి కామారెడ్డి లో ఈ బావ యాత్ర భక్తిశ్రద్ధలతో భజన నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని సాక్షాత్తు రిషబ్ దేవ్ మా ముందు ఉన్నట్టు ఉందని తెలియజేశారు జైనులు జీవితంలో ఒక్కసారి అయినా పాలితన రిషబ్ దేవ్ దాదాపుగా 3 వేల మెట్ల పైన ఆలయాన్నిదర్శించుకోవాలని ప్రతి ఒక్కరి మనసులో ఉందని ఆ భగవంతుడు పై భక్తి ఉంటే సాధ్యపడుతుందని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో జైన్ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు కీర్తనలు చేయడం జరిగింది.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి**

**- డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్, అదనపు కలెక్టర్, అబ్జర్వర్**




**సూర్య బోధన్**

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. పోలింగ్ నిర్వహణ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి పోలింగ్ సామాగ్రి తో సిబ్బంది తరలింపు, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో వసతులు, పోలీసు బందోబస్తు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, నిఘా బృందాల పనితీరు పర్యవేక్షణ తదితర అంశాలపై ఇప్పటికే అన్ని కసరత్తులు పూర్తి చేశామని అన్నారు. మున్సిపల్ ఎన్నికలు ఈ నెల 11న జరుగనున్న నేపథ్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ అంకిత్, ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్. సత్యనారాయణ రెడ్డి వేర్వేరుగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థకు సంబంధించి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలతో పాటు, బోధన్ మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ అయిన విజయ మేరీ హైస్కూల్‌ను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఏ.పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు. సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా అంకితభావంతో కృషి చేయాలని ఎన్నికల సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. ఎక్కడ కూడా రీపోలింగ్ కు ఆస్కారం లేకుండా పక్కాగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని, ఓటింగ్ సందర్భంగా గోప్యతను కాపాడేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ జరిపిస్తున్నందున, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. పోలింగ్ బూత్ లలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే చర్యలను ఎంతమాత్రం ఉపేక్షించవద్దని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, వీల్ చైర్ వంటి వసతులతో పాటు, ప్రతి పోలింగ్ స్టేషన్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రతి పీ.ఎస్ లో ఓటర్లకు సహకరించేలా బీ.ఎల్.ఓలతో కూడిన హెల్ప్ డెస్క్ లు అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలు అమలయ్యేలా నిఘా బృందాలు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేస్తున్నాయని తెలిపారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు. గడువు లోపు పోలింగ్ కేంద్రం లోనికి చేరుకున్న ఓటర్లకు సాయంత్రం 5 గంటలు దాటిన తరువాత కూడా టోకెన్లు జారీ చేసి, ఓటు వేసేందుకు అవకాశం కల్పించామన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్ లకు తరలించాలని అన్నారు. ఇదిలాఉండగా, అదనపు కలెక్టర్ అంకిత్, ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్. సత్యనారాయణ రెడ్డి భీంగల్, ఆర్మూర్ పట్టణాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ సిబ్బందికి సూచనలు చేశారు. ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించి, చెక్ లిస్టు ప్రకారం సామాగ్రి అందిస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు. అనంతరం అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి నిజామాబాద్ పాలిటెక్నిక్ కళాశాలకు చేరుకొని ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరును నిశిత పర్యవేక్షణ జరిపారు. వీరి వెంట సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, అధికారులు ఉన్నారు.

## మూడో సారి ముచ్చటగా చోరీకి గురి అయిన ట్రాన్స్ఫార్మర్

**-ధర్జాగా ట్రాన్స్ఫర్ దొంగలు**



**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండల కేంద్రం లోని స్మశానవాటికలో వరుసగా మూడోసారి చోరీకి గురి అయిన ట్రాన్స్ఫుర్మర్ గాడి తప్పిన నిఘా కెమెరాలు పేట్రేగిపోతున్న దొంగలు విఫలం అయిన పోలీస్ కెమెరాలు వరుస దొంగతనాలతో భయందోళనలో మండల ప్రజలు రైతులు యాసంగి సమయం లో ఇలా ట్రాన్స్ఫార్మర్ లు చోరీకి గురి కావడంతో తమకు చాలా నష్టం జరుగుతుందని సరైన సమయంలో కరెంటు లేకపోతే పంటలు ఎండిపోతున్నాయని ప్రజలు వాపోతున్నారు త్వరగా ట్రాన్స్ఫార్మర్ తెప్పించి ఫిట్ చేయాలని,లో ఇలా ట్రాన్స్ఫార్మర్ లు చోరీకి గురి కావడంతో తమకు చాలా నష్టం జరుగుతుందని సరైన సమయంలో కరెంటు లేకపోతే పంటలు ఎండిపోతున్నాయని ప్రజలు వాపోతున్నారు త్వరగా ట్రాన్స్ఫార్మర్ తెప్పించి ఫిట్ చేయాలని రైతులు కోరుతున్నారు.

## వ్యవసాయానికి సంబంధించి సామాజిక వనరుల

**-తడగొండ గ్రామ మ్యాప్**



**సూర్య బోయినపల్లి**

మండల కేంద్రంలోని తడగొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణా త్మక అంశంపై సదస్సు నిర్వహించారు. జగిత్యాలకు చెందిన బీఎస్సీ అగ్రికల్చర్ ఫైనలియర్ విద్యార్థులు డి.చందన ,కె.శ్రీజ, ఎం.శ్రీజ, వి.శ్రీరూప, వి.అక్షిత శిక్షణలో భాగంగా కరీంనగర్ టీఆర్వికే ఆధ్వర్యంలో పలు అంశాలపై ప్రదర్శన నిర్వహించారు. గ్రామ సమస్యల గుర్తింపు, పరిష్కారంపై చర్చించారు. వ్యవసాయానికి సంబం ధించి సామాజిక వనరుల మ్యాప్, టైమ్ లైన్ చార్ట్, బార్ చార్ట్, చపాతి పటం గీసి వాటి గురించి వివరించారు. గ్రామ సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్, ఉప సర్పంచ్ చేపూరి వెంకటేష్ ,కార్యదర్శి సుమలత, వార్డు మెంబర్లు , రైతులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు ఘన వీడ్కోలు

**సూర్య కరీంనగర్**



కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాల 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు "మెమోరీస్" పేరుతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి సరస్వతి మాతకు పూజ చేసి జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని తమ లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు గౌరవం తీసుకురావాలని సూచించారు. రానున్న 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యార్థులు నృత్యాలు, నాటికలతో ఆకట్టుకోగా, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తాం

**- బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు**



**సూర్య మెట్‌పల్లి**

ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో మెట్‌పల్లి, కోరుట్ల పట్టణాల్లో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థులకు ఒక్క అవకాశం ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని, చేతులు జోడించి నమస్కరించి ఓటును అభ్యర్థిస్తున్నామని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో పాత్రికేయులకు ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. మెట్‌పల్లి, కోరుట్ల మున్సిపల్ లలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఎక్కువ శాతం నిధులు కేంద్ర ప్రభుత్వమే మంజూరు చేస్తుందని గుర్తు చేశారు. పెన్షన్లలో కూడా ఎక్కువ మొత్తంలో కేంద్రమే వాటా ఇస్తుందన్నారు. అంతే కాకుండా పసుపు బోర్డు ఏర్పాటు, నవోదయ పాఠశాలల మంజూరు, జాతీయ రహదారుల అభివృద్ధి, మున్సిపల్ కు ప్రత్యేక నిధులు... ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి సంక్షేమ పథకంలో కేంద్ర ప్రభుత్వం కచ్చితంగా నిధులను సమకూరుస్తుందని తెలిపారు. ఢిల్లీలోనే కాకుండా గల్లీలో కూడా మన కొరకు, అభివృద్ధి కొరకు పనిచేసే వ్యక్తి ఉండాలని పేర్కొన్నారు. కేంద్రంలో పీఎం మోడీ, నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎంపీ అరవింద్ అన్న సహకారంతో మెట్‌పల్లి, కోరుట్లలోని అన్ని వార్డులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.

## ఆర్థిక అక్షరాష్యత పై రైతులకు అవగాహన సదస్సు



**సూర్య మల్యాల**

ఆన్లైన్ లావాదేవీలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహనా కలిగి ఉండాలని ధరూర్ శాఖ కేడీసీసీ బ్యాంకు మేనేజర్ శ్రీ. ఏ పవన్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలో గొల్లపల్లె గ్రామంలో మంగళవారం ఆర్థిక అక్షరాష్యత నగదు రహిత లావాదేవీలపై డిపాజిట్ లపై వివిధ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు సైబర్ భద్రత పై ఖాతాదారులు అప్రమతంగా ఉండాలని సూచించారుఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం నడిపి మల్లేశం, ఉప సర్పంచ్ ఎర్రయ్య సంఘ సెక్రటరి కంటం గంగాధర్ గ్రామ రైతులు తదితరులుపాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి విజేతలను అభినందించిన ఎంఈఓ

**సూర్య కాల్వశ్రీరాంపూర్**




విశ్వం ఎడ్యుటెక్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి అబాకస్, వేదిక్ మాథ్స్ పోటీలలో వేదవ్యాస హై స్కూల్ విద్యార్థి పల్కల అశ్వంత్ రెడ్డి తృతీయ బహుమతితో పాటు రైసింగ్ స్టార్ ఇన్ అబాకస్ టైటిల్ సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ చిన్నారికి మెమెంటో, సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. అలాగే బిఎస్ చెస్ అకాడమీ నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెస్ పోటీలలో చల్ల కళ్యాణ్ కుమార్ ద్వితీయ బహుమతి, జనగామ రోహన్ మరియు నిదానపురం అభిరామ్ తృతీయ బహుమతులు సాధించగా, మరికొందరు విద్యార్థులు కన్సోలేషన్ బహుమతులు పొందారు. విజేతలకు ఎంఈఓ ట్రోఫీలు, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయాలు సాధించగలరని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మ్యాడంపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం



**సూర్యమల్యాల**

గర్భకోశ ఉచిత శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మ్యాడంపల్లి సర్పంచ్ గాతం అంజయ్య ఉపసర్పంచ్ కొక్కెర మల్లేష్ యాదవ్ అన్నారు మండలంలోని మ్యాడంపల్లి గ్రామంలో మంగళవారం పశుసంవర్ధక శాఖ తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పాడి పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి నిర్ధారణ చికిత్స శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఓటు హక్కు వజ్రాయుధం స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకోవాలి

**- కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ ,సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి**



**సూర్య కొత్తపల్లి**

మన ప్రజాస్వామ్య దేశంలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ప్రతి పౌరుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మన దేశ వజ్రాయుధం ఓటు హక్కు అని ఈ సువర్ణ అవకాశాన్ని అందరూ స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకోవాలని కొత్త పల్లి మాజీ ఉప సర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొత్త పల్లి మాజీ ఉప సర్పంచ్, సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి మాట్లాడుతూ ఓటు హక్కును ఉపయోగించి మనం మన పాలకులను ఎన్నుకునే గద్దె దించే అవకాశం ఉంది అది ప్రతి ఒక్కరు అభివృద్ధికి కృషి చేసే నాయకుడికి అవకాశం ఇవ్వాలని పట్టణాల అభివృద్ధికి కృషి చేసే వారికే వేయాలని కోరారు. ఓటు హక్కు ఎంత పవర్ ఉందో మనమందరం వంద శాతం వినియోగించుకున్నప్పుడే తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పాల్గొన్నారు.